RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

సోమవారం జూన్ 08, 2026 quicktodaynews.com


## ముగిసిన వేసవి బాక్సింగ్ శిక్షణ






**జనగామ, జూన్ 07 (క్విక్ టుడే న్యూస్):**
జనగామ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు నందుగల సెయింట్ మేరీస్ పాఠశాలలో రాజు ఫిట్నెస్ బాక్సింగ్ అకాడమీ డివై ఎస్ఓ జనగామ వారి ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన వేసవి బాక్సింగ్ శిక్షణ శిబిరం ఆదివారంముగిసింది. ముగింపు కార్యక్రమంలో కోచ్ ఏదునూరి రాజు మాట్లాడుతూ వేసవి బాక్సింగ్ శిక్షణ కొరకు ఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగా శిక్షణ ప్రారంభించి చిన్నారుల్లో మానసిక ఒత్తిడి తగ్గించి శారీరకదేహ దారుఢ్యం పెంచి చిన్నారుల్లో ఫిట్నెస్ పెంచే దిశగా మరియు విద్యార్థుల్లో ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరిచే విధంగా ఇప్పట్నుండే పిల్లలు లక్ష్యం వైపు అడుగు వేయాలంటే ఆరోగ్యంగా ఉంటేనే చిన్నారులు లక్ష్యాన్ని సాధించగలరని వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే ఈ వేసవి బాక్సింగ్ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు మెడల్స్ ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జైమోన్ థామస్. కవి, వ్యాఖ్యాత, ఉపాధ్యాయుడు రంగరాజు ప్రసాద్ , జనగామ జిల్లా టీజీ పెట్ ప్రెసిడెంట్ జాటోత్ గోర్ సింగ్ , జనగామ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ గంగిశెట్టి మనోజ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు జంగిటి గుణ వర్ధన్ , నరసింహ, హేమలత, ప్రభుత్వ అకాడమిక్ మాస్టర్ ట్రైనర్ కట్ల కోటి, దొమ్మాట సంపత్ గౌడ్, మహేందర్ పాల్గొన్నారు.

## కొప్పు ఆరాధ్య పుట్టినరోజున అన్నదానం



**నార్కెట్ పల్లి, జూన్ 07(క్విక్ టుడే న్యూస్ ):**
నార్కెట్ పల్లి మాధ ఏడవెల్లి గ్రామ వాస్తవ్యులు కొప్పు సురేందర్ అర్చన కూతురు కొప్పు ఆరాధ్య వారి పుట్టినరోజు సందర్భంగా 100 మందికి నిరుపేదలకు, నిస్సయులకు,బాటసారులకు, మనం స్వచ్ఛంద సంస్థలో 580 రోజున అన్నదానం చేయడం చాలా సంతోషం గా ఉంది అన్నారు,కొప్పు సురేందర్ మాట్లాడుతూ నా దృష్టిలో మా కూతురు మా ఇంటి దేవత,మా అదృష్టం నా కూతురు పుట్టినరోజున 100మందికి అన్నదానం చేయండి నాన్న అన్నది, తాను కోరిన విధంగానే అన్నదానం జరిపించాం, ఈ అన్నదానం మా మనసుల్ని గెలిసింది, ఈ గొప్ప పుణ్యకర్యంలో మేము సహాయం అయినందుకు మనసు హాయ్ గా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కొప్పు నాగరాజు, కొప్పు జంగయ్య, కొప్పు ప్రేమ్ కుమార్, దైద అనిల్,మంద మనోజ్,పాల శివ తదితరులు పాల్గొన్నారు

## జనగామ జిల్లా తైక్వాండో విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు





**జనగామ, జూన్ 07 (క్విక్ టుడే న్యూస్):**
జనగాం జిల్లా టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. అబ్బాస్ టైక్వాండో అండ్ బాక్సింగ్ అకాడమీ విద్యార్థులు సుమారు యాభై మంది పాల్గొని పుంసే కొరిగిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బెల్టులందుకోవడం జరిగింది మాస్టర్ అబ్బాస్ బెల్టులు అందుకున్న విద్యార్థులతో మాట్లాడుతూ టైక్వాండో ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలి ఈ రోజులలో ప్రతి అమ్మాయికి అవసరము సమాజంలో జరుగుతున్న అగత్యాలని అరికట్టడానికి ప్రతి ఒక్క అమ్మాయి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటే దృఢంగా మానసికంగా శారీరకంగా సమాజంలో ధైర్యంగా ఉండగలుగుతారు,

# నదిలో నచ్చిన చోట ఇసుక తవ్వకాలు..?

అధికారులు అనుమతి ఇచ్చిన చోటును భే ఖాతరు చేస్తున్న ఇసుక మాఫియా.

పరివాహక ప్రాంతాల్లో అడుగంటి పోతున్న జలాలు..నిష్పక్షపాతంగా సంబంధిత అధికారులు విచారణ జరిపించాలి.

డిమాండ్ చేస్తున్న గ్రామీణ ప్రజలు, పలు పార్టీల నాయకులు.








**పినపాక ఆర్ సీ జూన్ 7,( క్విక్ టు డే న్యూస్).**
మణుగూరు గోదావరి నదిలో డిసిల్టింగ్ పేరుతో జెసిబి, హిటాచి చైన్ భారీ యంత్రాలు దింపి విధ్వంసం సృష్టిస్తున్నా.. కనీసం జిల్లా కలెక్టర్తో పాటు ఉన్నతాధికారులు కూడా కన్నెత్తి చూడని పరిస్థితి ఏర్పడింది. ఒకవైపు పర్యావ రణ సమతుల్యత దెబ్బతింటున్నా, నది రూపురేఖలు మారిపోతున్నా అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవ హరిస్తున్నారని స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
గోదావరి నదిలోనే అక్రమంగా రోడ్లు వేసి, ఇసుకను కొండలు కొండలుగా కుప్పలు పోసింది.
ఈ అడ్డగోలు మట్టి, ఇసుక కుప్పల కారణంగా నది సహజ ప్రవాహం దెబ్బతిని, గోదావరి పరివాహక ప్రాంత గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపో తోంది. మంచినీరు రాకుండా ప్రవాహాన్ని అడ్డుకోవ డంతో స్థానికులు నీటి కష్టాలతో అల్లాడుతున్నారు. వీటికి తోడు రాత్రి వేళల్లో భారీ యంత్రాల శబ్దాలతో గ్రామాల్లోని ప్రజలు నిద్రలేకుండా గడుపుతున్నారు. లారీల రాకపోకల వల్ల విపరీతమైన డస్ట్ ఏర్పడి పంటలు దెబ్బతింటు న్నాయని రైతులు లబోదిబో మంటున్నారు..డిసిల్డింగ్ పేరుతో సాగుతున్న ఈ ఇసుక క్వారీల మాయాజాలంపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తక్షణమే స్పందించి నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని స్థానికులు, ఆర్థిక నిపుణులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతి ఇచ్చిన చోట కాకుండా.. ఇసుకాసురులు దొంగ పత్రాలు సృష్టించి తమకు నచ్చిన చోట ఇసుకను తోడేస్తూ ప్రభుత్వ ఖజానాకు వందల కోట్ల గండి కొడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, ఎన్డీటీ తీర్పులను పరిగణనలోకి తీసుకుని మణుగూరు గోదావరిలో సాగుతున్న ఈ అక్రమ పూడికతీత పనులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# హనుమాన్ నగర్ కాలనీ అసోసియేషన్ కొత్త కమిటీ ప్రమాణ స్వీకారం



**ఉప్పల్, జూన్7(క్విక్ టుడే న్యూస్):**
హనుమాన్ నగర్ కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ నివాసితులు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏనుగు మల్లారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. కొత్త కమిటీ సభ్యులు కూడా తమ తమ పదవులకు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మాట్లాడిన మల్లారెడ్డి గారు కాలనీ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. నివాసితుల సమస్యలను ఎప్పటి కప్పుడు త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు కొత్త కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మాజీ అధ్యక్షులు గంటా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ ఇప్పటి వరకు కాలనీ ఎంతో అభివృద్ధి చేయడం జరిగింది. దాన్ని కొనసాగిస్తూ ఈ కొత్త కమిటీ మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకుపోవాలని ఆయన పేర్కొన్నారు. కాలనీ అభివృద్ధి కార్యక్రమాల్లో తమ పూర్తి సహకారం అందిస్తామని గంటా రవీందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గంటా రవీందర్ రెడ్డి, డి. కృష్ణారెడ్డి, ఎస్.కె ఖాసీం వలి, ఏనుగు మల్లారెడ్డి, రమేష్, అమరేందర్ రెడ్డి, రాము గౌడ్, వెంకట క్రిష్ణయ్య, ఎస్.కె . వలి , అనంత లక్ష్మి, శోభ, శ్రీనివాస్ రెడ్డి, కార్తీక్, ఖాసీం పీరా, జి. అరవింద్, నాగరాజు, ఇ.రామచంద్రాడ్డి, వి. కృష్ణ, పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ వ్యవహారంలో మోసగిస్తున్న బ్యాంకు పై చర్యలు తీసుకోవాలి

### వాహన పత్రాలు ఇప్పించాలి

### డీసీఐసీ జిల్లా చైర్మన్ కు ఫిర్యాదు చేసిన బాధితుడు



**తొర్రూరు జూన్ 07(క్విక్ టుడే న్యూస్)**
వాహన ఇన్సూరెన్స్ వ్యవహారంలో ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రైవేటు బ్యాంకు పై చర్యలు తీసుకోవాలని బాధితుడు గుండ్ల ఉపేందర్ కోరారు. ఈ మేరకు ఆదివారం డివిజన్ కేంద్రంలో వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా చైర్మన్ వింజమూరి సుధాకర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు.... దంతాలపల్లి మండలం నిదానపురం గ్రామానికి చెందిన గుండ్ల పద్మ కోదాడలోని ఇండస్ ఇండ్ బ్యాంకులో రూ.12 లక్షల లోన్ తీసుకుని మారుతి సుజుకి ఎర్టిగా కారు కొనుగోలు చేసింది. బ్యాంకులో లోను తీసుకునేందుకు అదే గ్రామానికి చెందిన సమీప బంధువు ఉపేందర్ షూరిటీగా ఉన్నాడు. బ్యాంకు సూచన మేరకు చోళ మండల ఇన్సూరెన్స్ కంపెనీ నుండి కారుకు ఇన్సూరెన్స్ చేయించారు. ఈ ఏడాది జనవరి 30న కారు కొనుగోలు దారు పద్మ అనారోగ్యంతో మరణించింది. మరణానంతరం ఇన్సూరెన్స్ కంపెనీ నుండి కిస్తీలు వసూలు చేయాల్సి ఉంటుంది. కానీ సదరు ఇన్సూరెన్స్ కంపెనీ కిస్తీలు చెల్లించకుండా మోసగించింది.కాగా ఇన్సూరెన్స్ కంపెనీ నుండి కారు కాగితాలు బ్యాంకు ప్రతినిధులు ఇప్పించాల్సి ఉండగా వారు నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. దీంతో కారు లోనుకు షూరిటీగా ఉన్న ఉపేందర్ బాధితురాలి పక్షాన వినియోగదారుల సమాచార కేంద్రాన్ని ఆశ్రయించాడు.నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బ్యాంకు ప్రతినిధులపై చర్యలు తీసుకోవాలని వాహన కాగితాలు ఇప్పించాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డిసిఐసి జిల్లా చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ....వినియోగదారులను మోసగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, వారికి వాహన పత్రాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తే నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

# జిల్లా ప్రచార కార్యదర్శిగా నియామకం

**నార్కట్పల్లి, జూన్ 7(క్విక్ టుడే న్యూస్ ):**



నార్కట్పల్లి పట్టణానికి చెందిన గర్దాస్ వెంకటేశ్వర్లు ( సూర్య) టి యు డబ్ల్యూ జే ( ఐజేయు ) జిల్లా కమిటీ అనుబంధం అయిన జిల్లా ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని పూర్తిస్థాయిలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి నల్లగొండ జిల్లా మహాసభలో ప్రకటించడం జరిగింది. నార్కెట్పల్లి పట్టణానికి చెందిన గర్దాసు వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ ప్రచార కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా గర్దాసు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నన్ను జిల్లా ప్రచార కార్యదర్శిగా నియమించిన జిల్లా అధ్యక్షుడికి మరియు నా నియమాకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అదేవిధంగా నాకు ఇచ్చిన బాధ్యతను నా శక్తి వంచన లేకుండా సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రముఖులు అభినందనలు తెలియజేయడం జరిగింది


RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

సోమవారం జూన్ 08, 2026 quicktodaynews.com



## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ప్రత్యేక పూజలు



**శివ్వంపేట, జూన్ 7 (క్విక్ టు డే న్యూస్):**

మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని సికింద్లాపూర్ గ్రామ శివారులో కొలువైన లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి మెదక్ జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకొని లక్ష్మి నరసింహస్వామి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపై ఉన్న దేవా లయానికి భక్తులు కాలినడకన చేరుకొని స్వామివారిని ఒడిబియ్యం, పట్టు వస్త్రాలు, తలనీలాలు సమర్పించారు. కింద దేవాలయంలో స్వామివారిని అభిషేకం, అర్చనలతో పాటు లక్ష్మీనరసింహ్మాస్వామి వారి కల్యాణం, వ్రత మండపంలో సమూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించి,ఆలయం పక్కన ఉన్న గుండంలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు.క్యూలైన్ల వద్ద భక్తులను ఎట్లాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తునం అని ఆలయాల ప్రధాన అర్చకుడు. దనుంజయ శర్మ ఈవో సారా శ్రీనివాస్ తెలిపారు

## ట్రాక్టర్లు జేసీబీ పట్టివేత కేసు నమోదు

**శివ్వంపేట, జూన్ 7 (క్విక్ టు డే న్యూస్):**

శివ్వంపేట మండలం దొంతి గ్రామంలోని కుందనమ్మ చెరువు నుంచి అనుమతులు లేకుండా రాత్రి సమయంలో అక్రమంగా మట్టి తరలిస్తున్న జేసీబీ యంత్రం, మూడు ట్రాక్టర్లను గ్రామస్థులు గుర్తించి పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఘటనపై శివ్వంపేట పోలీసులు విచారణ చేపట్టారు. అక్రమ మట్టి తవ్వకాలపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది.

## వ్యాపారుల నిరసన ర్యాలీ, ఆందోళన

**శివ్వంపేట, జూన్ 7 (క్విక్ టు డే న్యూస్):**

శివ్వంపేట లో వర్తక వ్యాపార వాణిజ్య సంఘం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి గ్రామపంచాయతీ వద్ద ఆందోళన చేపట్టారు. శివ్వంపేట లో కొత్తగా మార్వాడి వ్యాపార దుకాణాలు ఏర్పాటు చేయకూడదంటూ గతంలో తీర్మానం చేసినప్పటికీ, అనుమతుల పేరుతో కొత్త వ్యాపారాలు ఏర్పాటు చేస్తున్నారని వ్యాపార సంఘం ఆరోపించింది. అధ్యక్షుడు యాదగిరి ఆధ్వర్యంలో ఈ నిరసన వ్యక్తం చేశారు.

## యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దు ఆన్లైన్ బెట్టింగుకు మోసపోదు

### జనగామ సీఐ సత్యనారాయణ రెడ్డి





**జనగామ, జూన్ 07 (క్విక్ టుడే న్యూస్):**

యువత మద్యం, గంజాయి, మత్తు పదార్థాలు మరియు ఇతర చెడు వ్యసనాలకు బానిస కాకుండా తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలని జనగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) సత్యనారాయణ రెడ్డి సూచించారు.జనగామలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఏసీ రెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, క్రీడలు మరియు సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల ఆరోగ్యం, కుటుంబ జీవితం మరియు సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు పడతాయని తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ వారికి సరైన మార్గనిర్దేశనం చేయాలని సూచించారు. విద్యార్థులు, యువత ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు లేదా మత్తు పదార్థాల విక్రయాల గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, ఉపాధ్యాయులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా యువతలో చెడు వ్యసనాల పట్ల అవగాహన పెంపొందించి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోకు కనకారెడ్డి బూడిది గోపి బూడిది అంజమ్మ పల్లెర్ల లలిత పందిళ్ళ కళ్యాణి బూడిది ప్రశాంత్ గుండె మల్లేష్ పాము బిక్షపతి పస్లాది నరేష్ రాగల్ల అంజయ్య బిట్ల లక్ష్మి ఎండి మైవెల్లి గాడి శివ . ఆడెపు రమేష్ ఎర్ర అనిత మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోయడ రవిని అభినందించిన చిల్పూర్ ఎస్సై నవీన్ కుమార్

**జనగామ, జూన్ 07 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ జిల్లా చిల్పూర్ మండల్ మల్కాపూర్ గ్రామ జడ్పీహెచ్ఎస్ స్కూల్ డివైస్ఓ ఆధ్వర్యంలో జపాన్ కరాటే కాకతీయ అకాడమీ వారి కరాటే సమ్మర్ క్యాంపు క్లోజింగ్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిల్పూరు ఎస్సై నవీన్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, డిస్టిక్ సెక్రెటరీ మాస్టర్ కోయడ రవి ని మరియు విద్యార్థులను అభినందించడం జరిగింది. ఎస్సై నవీన్ కుమార్ మాట్లాడుతూ కరాటే శిక్షణ అనేది ఆత్మరక్షణకు ఉపయోగపడుతుంది దేహాన్ని దృఢంగా ఉంచడంలో ఉపయోగపడుతుంది అని అన్నారు.




# ప్రతి ఆదివారం క్షేత్రస్థాయిలో ప్రజాయాత్ర

### - ప్రజాసమస్యల పరిష్కారమే ఎజెండా :
### - పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కవెంకట్ రెడ్డి







**పీర్జాదిగూడ, జూన్7 (క్విక్ టుడే న్యూస్):**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రజా పర్యటన నిర్వహించారు. మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పీర్జాదిగూడ ఓల్డ్ విలేజ్ గుట్ట, డబుల్ బెడ్రూమ్ సముదాయం ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తీవ్ర తాగునీటి సమస్యను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. వారానికి ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే నీరు వస్తోందని, వచ్చినా తక్కువ ఒత్తిడితో సరఫరా కావడంతో అవసరాలకు సరిపోవడం లేదని మహిళలు వాపోయారు. చాలామంది తాగునీటి కోసం ప్రైవేట్ ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తోందని, దీంతో అదనపు ఆర్థిక భారం పడుతోందని తెలిపారు. అలాగే కొన్ని గల్లిలలో రోడ్డు నిర్మాణం మరియు డ్రైనేజి సమస్యలతో పాటు రోడ్ల మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని వెంటనే తొలగించాలని స్థానికులు కోరారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు బిల్లులు రాక నిలిచిపోయాయని అప్పులు తెచ్చి అద్దె కట్టుకునే పరిస్థితి వచ్చిందని పలువురు తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్లు కల్పించి స్వచ్ఛమైన తాగునీటిని అందించేలా చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు. పీర్జాదిగూడ గుట్టపై సుమారు 50 లక్షల లీటర్ల సామర్థ్యంతో భారీ నీటి రిజర్వాయర్‌ను నిర్మించి భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతులు కల్పించినప్పటికీ, ప్రస్తుతం ప్రజలకు సక్రమంగా నీటి సరఫరా అందకపోవడం బాధాకరమని అన్నారు. ఇంతటి మౌలిక సదుపాయాలు ఉన్నప్పటికీ ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు పడాల్సి రావడం సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. వెంటనే నీటి సరఫరా వ్యవస్థలో ఉన్న లోపాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటికి క్రమం తప్పకుండా స్వచ్ఛమైన తాగునీరు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొల్తూరి మహేష్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులపై ఒత్తిడి తీసుకురావడమే ఈ ప్రజా పర్యటన ముఖ్య ఉద్దేశమని తెలిపారు. తాగునీరు, రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, మైనార్టీ అధ్యక్షులు జిలాని పాషా, ఆకుల మధుకర్, శ్యామాల శ్రీనివాస్, శ్రీకాంత్, కౌడే సాయి శరత్, బాలరాజు, కోనేటి వెంకట్, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్ గౌడ్, గడీల జగన్ రెడ్డి, అశోక్ రెడ్డి, సాగర్ రెడ్డి, జమీల్, పన్నబాయ్, గోపాల్ రెడ్డి, పాశం నరేందర్ రెడ్డి, సురేష్, పుల్ల శ్రీనివాస్, వెంకట్, వేంకటరమణ తదితరులు కలిసి పాల్గొన్నారు.

# వడ్డీ వ్యాపారుల నడ్డి విరుస్తాం..

### ప్రైవేట్ చిట్టి, వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి..
### రేణుక అక్షర మహిళా మండలి డిమాండ్...

**పినపాక ఆర్ సీ జూన్ 7,( క్విక్ టు డే న్యూస్).**

పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలో చిట్టీ వ్యాపారుల, అక్రమ వడ్డీ వ్యాపారుల దందా పెచ్చు మీరుతోంది. రెక్కాడితే డొక్కాడని వ్యాపారులను, నిరుపేదలను, సామాన్యులకు మోయలేని అధిక భారమైన వడ్డీకి డబ్బులు ఇచ్చి ప్రాణాలు తీస్తున్నారు. కొందరు వ్యాపారులు చెక్కులు తీసుకుని అధిక వడ్డీకి డబ్బులు ఇచ్చి పీడించుకు తినడం వల్ల వ్యాపారులు కుదేలు అవుతున్నారని అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనం సరోజ ఆదివారం స్థానిక రేణుక చౌదరి క్యాంప్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, అప్పులు తీసుకున్న బాధితులు ఎందరో ఊర్లను వదిలి వెళ్ళి పోతున్నారని, చెక్కులు తీసుకొని అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చి ల్యాబ్, ఆసుపత్రులను బ్లాక్ మెయిల్ చేస్తూ తమ దందా కొనసాగిస్తున్నా రనీ అన్నారు.ఎంతటి వాడు అయినా ఉపేక్షించేది లేదు. ఏజన్సీ ఏరియాలో ఇది చట్ట విరుద్ధం అయినదనీ,. బాధితులు తీవ్ర ఆవేదనకు గురి అవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచ్చలవిడి గా చీటీలు, వడ్డీ వ్యాపారాలు దందా నడుపుతూ పచ్చని మండలంలో వికృత చేష్టలకు పాల్పడి కనిపించని దందా చేస్తున్నారని. దీనిపై రేణుక అక్షరం మహిళా మండలి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా వ్యాపారం చేసే అక్రమార్కులపై స్థానిక డిఎస్పీ , సిఐ కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమీప గ్రామాల బాధితుల కు అండగా నిలవాలని రేణుక అక్షర మహిళా మండలి నిర్ణయం తీసుకుంది అని అన్నారు. అధిక వడ్డీ వ్యాపారాలు చేసినా, అక్రమంగా చీటీ ఫైనాన్స్ వ్యాపారాలు చేసినా సహించేది లేదు అని అన్నారు. బాధితులతో దందాలకు పాల్పడే వారిని ప్రజాక్షేత్రంలో నిలబెట్టి కఠిన శిక్షలు విధించే విధంగా కృషి చేస్తాం అని పేర్కొన్నారు. వడ్డీ వ్యాపారులు, ఫైనాన్స్ వ్యాపారులు, అక్రమంగా నిర్వహించే ప్రైవేటు చీటీలు గాని ఎవరన్నా ఇబ్బందులు గురి చేస్తే తమను సంప్రదించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. బాధితులను జిల్లా ఎస్పీ దగ్గరికి తీసుకెళ్లి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమం లో మహిళా సీనియర్ నాయకురాలు ఎండీ షబానా, కోరి శ్యామల, మరియు బొడ్డు సౌజన్య, దేరంగుల సుజాత, రెడ్డీబోయిన రేణుక,బడిశా పార్వతి, హేమలత, సౌజన్య డాకూరి తదితరులు పాల్గొన్నారు.



# గుప్త నిధుల కోసం గుర్తు తెలియని వ్యక్తులు భారీగా తవ్వకాలు

**నార్కట్పల్లి, జూన్ 7 (క్విక్ టుడేన్యూస్ ):**

నార్కట్‌పల్లి మండలం ఎడవెల్లి గ్రామ శివారులో సర్వే నంబర్ 148 గుడికి దర్గాకు కూడా భూమి ఉంది గుప్త నిధుల కోసం గుర్తు తెలియని వ్యక్తులు భారీగా తవ్వకాలు జరిపారు. ఆంజనేయ స్వామి దేవాలయం ఎదురుగా ఉన్న గుమ్మటం దర్గా పరిధిలో సుమారు పది అడుగులకు పైగా లోతుగా గుంతలు తవ్వినట్లు గుర్తించారు. ఘటనా స్థలంలో పలుచోట్ల పూజలు చేసిన ఆనవాళు కనిపిస్తున్నాయని, గొర్ల కాపరులు చుట్టుపక్కల పొలాల రైతులు, చూసి భయాందోళనాఅమ్మనబోలు రోడ్డుకు సుమారు అర కిలోమీటర్ దూరంలో నిర్మానుష్యంగా ఉంటుంది. గత కొంతకాలంగా రాత్రి వేళల్లో ఆంజనేయ స్వామి దేవాలయం, దర్గా వద్ద తవ్వకాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడం లేదని రాత్రిపూట భారీ శబ్దాలు, కుక్కల అరుపులు వినిపిస్తున్నాయని సమీప కాలనీవాసులు తెలిపారు. గుప్త నిధుల పేరుతో జరుగుతున్న ఈ అక్రమ తవ్వకాలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఈ ప్రాంతంలో నిఘా పెంచాలని, పోలీస్ గస్తీ ఏర్పాటు చేసి దుండగులను పట్టుకోవాలని పురాతన ప్రాచీనకట్టడాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

సోమవారం జూన్ 08, 2026 quicktodaynews.com



## ట్యాంక్ బండ్ పై సర్దార్ పాపన్న 100 అడుగుల విగ్రహం పెట్టాలి

**ఆగస్టు 18 లోపు అన్ని విగ్రహాల ముసుగులు తొలగించాలి**

**ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి**

**బహుజన వీరుని ఆశయాలు పాటించాలి**





**మహబూబునగంజూన్ 7**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని తెలంగాణ బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ 100 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నగరంలోని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేస్తామని చెప్పిన మాట వెంటనే అమలు చేయాలని బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న వారసులు గౌడ సంఘం నాయకులు బహుజనలు డిమాండ్ చేస్తున్నారు. వచ్చే ఆగస్టు 18న సర్దార్ పాపన్న జయంతి సందర్భంగా అంతలోపు విగ్రహాన్ని ఏర్పాటు చేసే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టాలని ఈ విషయంలో తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పొన్నం ప్రభాకర్, మధుయాస్కి గౌడ్ , ప్రతీక చొరవ చూపాలని గౌడ సంఘం నాయకులు గౌడ జాతి డిమాండ్ చేస్తుంది. అంతేకాక సర్దార్ పాపన్న జయంతి వేడుకలలోపు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లా కేంద్రాల్లో గ్రామాల్లో ఏర్పాటు చేసిన బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ సమకాలికుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలకు మూసుగు తొలగించి విగ్రహాలను ప్రారంభోత్సవాలు చేసి ఆయన ఆత్మకు శాంతి చేకూరే విధంగా గౌడ సంఘం నాయకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పలువురు బహుజనులు డిమాండ్ చేస్తున్నారు. వరంగల్ జిల్లా రఘునాథ్ పల్లి మండలం ఖిల్లా షాపూర్ గ్రామంలో 1650 ఆగస్టు 18 జన్మించిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న మొఘల్ పాలనను ఎదురు నిలిచిన వీరుడుగా అణగారిన వర్గాల ఆశాజ్యోతి గా పాపన్న మొట్టమొదటి బహుజన చక్రవర్తిగా పేరు పొందారు. అంతేకాక భువనగిరి కోటపై తిరుగుబాటు చేశారు. అదేవిధంగా గోల్కొండ కోటపై బహుజన జండా ఎగరవేయాలని నిర్ణయించుకొని ఆ దిశగా ఆయన ప్రస్తావం ప్రారంభించారు. ఆయన జన్మించిన ఖిలా షాపూర్ గ్రామాన్ని రాజధానిగా చేసుకొని 1675లో సర్వాయిపేట లో తన రాజ్యాన్ని స్థాపించాడు. మొట్టమొదటి కోట సర్వాయి పేట కోటతో మొదలుపెట్టి అప్పటినుంచి చత్రపతి శివాజీ సమకాలీకులుగా 20 కోట్లను తన ఆధీనంలోకి తెచ్చుకున్న ఘనత సర్దార్ సర్వాయి పాపన్న దక్కింది. అలాంటి గొప్ప బహుజన వీరుడు గౌడ ఆరాధ్య దేవుడు ఆశయాలను సిద్ధాంతాలను తూచా తప్పకుండా ప్రతి ఒక్కరు పాటిస్తూ ఆయన విగ్రహాలను ప్రారంభోత్సవం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా బహుజనలోకం డిమాండ్ చేస్తుంది.

## వనపర్తి సంత ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు తరలింపు

**వినియోగదారులకు మంచి అవకాశం**

**ట్రాఫిక్ సమస్యకు మహర్దశ**


**వచ్చే ఆదివారం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో వనపర్తి సంత**

**శంకర్ గంజ్ ,కమాన్ చౌరస్తా వ్యాపారస్తులు గమనించాలి**

**వ్యాపారస్తులకు అవగాహన కల్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్**

**మహబూబునగర్ జూన్ 7**

కొన్ని దశాబ్దాల కాలం నుంచి వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రతినిత్యం ట్రాఫిక్ రద్దీని ఎదుర్కొంటున్న ప్రజలకు వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఊరట కల్పించింది. జిల్లా కేంద్రంలోని శంకర్ గంజ్, కమాన్ చౌరస్తా, ఎన్టీఆర్ విగ్రహం వరకు ఎన్నో సంవత్సరాల నుంచి ప్రతి వారాంతపు సంత ఆదివారం కొనసాగుతున్న విషయం అందరికీ తెలిసినప్పటికీ ఆ ప్రాంతంలో సంత జరగడం వల్ల ట్రాఫిక్ సమస్యతో పాటు రద్దీగా ప్రజలు రాకపోకలు కొనసాగించలేని పరిస్థితులు ఎదుర్కొంటున్న సందర్భంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచనలు ఆదేశాల మేరకు వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ ఏది ఏమైనా గత కొన్ని సంవత్సరాల నుంచి నిరుపయోగంగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వినియోగంలోకి తెచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలోనీ పాత వ్యవసాయ మార్కెట్ యాడ్ సమీపంలో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ మార్కెట్ ఇటీవల అందుబాటులోకి తెస్తూ పారదర్శకంగా టెండర్ల ద్వారా వ్యాపారస్తులకు షాపులను కేటాయించారు. ప్రతి ఆదివారం జరిగే సంత లో కూరగాయల వ్యాపారస్తులు ఇతర వ్యాపారస్తులు పట్టణ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న సందర్భంగా ఈరోజు గాంధీ చౌరస్తా, కమాన్, ఎన్టీఆర్ విగ్రహం, శంకర్ గంజ్ తదితర ప్రాంతాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ తో పాటు వనపర్తి టౌన్ ఎస్ఐ హరిప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ వనపర్తి టౌన్ ప్లానింగ్ అధికారి సుమన్, సంతలో పర్యటించి వ్యాపారస్తులకు సూచనలు సలహాలు ఇస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు వచ్చే ఆదివారం జరిగే సంత ఇప్పటినుంచి వనపర్తి కొత్త బస్టాండ్ పాత మార్కెట్ యార్డ్ పక్కల నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ లో కూరగాయల సంత ఇతర వ్యాపారస్తులు జరుపుకోవాలని సూచించారు. అంతేకాక వనపర్తి జిల్లా కేంద్రంలోని వివిధ కాలనీల ప్రజలు కొత్త కాలనీల ప్రజలు వచ్చే ఆదివారం నుంచి వారాంతపు సంత ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ దగ్గర జరుపుకోవాలని చైర్మన్ సూచించారు. ఈ విషయం ప్రతి ఒక్కరు గమనించి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డులో వారాంతపు ఆదివారం సంత పెట్టుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ సూచించారు.



# గ్రామీణ సమస్యలపై పోరాటాలకు సిద్ధం

**వీబీజీ రామ్‌జీ చట్టం రద్దుకు పోరాటం**

**హామీల అమలుకు ఉద్యమం తప్పదు**

**ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయాలి**

**ఆరు గ్యారంటీల అమలు ఎప్పుడంటూ ప్రశ్న**

**పేదలకు భూములు పంచాలని డిమాండ్**

**కార్మిక-కర్షక ఐక్యతకు పిలుపు**





**శివ్వంపేట, జూన్ 7 (క్విక్ టు డే న్యూస్):**

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయూ) మెదక్ జిల్లా 9వ మహాసభలు ఆదివారం శివ్వంపేట మండలం దొంతి గ్రామంలోని జీవన్ దివ్య గార్డెన్స్‌లోని మల్లు స్వరాజ్యం ప్రాంగణంలో ప్రారంభమయ్యాయి. మహాసభల ప్రారంభ సూచకంగా సంఘం జెండాను రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బి. పద్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా వీబీజీ రామ్‌జీ బిల్లును తీసుకువచ్చిందని ఆరోపించారు. ఈ చట్టం అమలుతో ఉపాధి కూలీలకు అన్యాయం జరగడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు ఆర్థిక భారం పడుతుందని అన్నారు. ఉపాధి హామీ పథకంలో ఏడాదికి 200 రోజుల పని కల్పించాలని, రోజువారీ కూలీని రూ.800కు పెంచాలని డిమాండ్ చేశారు. నరేగా పథకాన్ని పాత విధానంలోనే కొనసాగించాలని కోరారు. రైతులు, వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలకు భంగం కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం వివిధ చట్టాలను మారుస్తోందని విమర్శించారు. విద్యుత్, విత్తనాల చట్టాల ప్రభావం గ్రామీణ రైతులపై తీవ్రంగా పడుతుందని అన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను బలహీనపరిచి పెట్టుబడిదారులకు ప్రయోజనం చేకూర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం తీసుకురావాలని, ప్రభుత్వ మిగులు భూములను పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి రేషన్ దుకాణాల ద్వారానే నిత్యావసర సరుకులు అందించాలని కోరారు. కోనేరు రంగారావు భూ కమిటీ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న కుల వివక్ష, అంటరానితనం, సామాజిక అసమానతలపై పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. వ్యవసాయ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అలాగే జూన్ 20, 21, 22 తేదీల్లో నిర్వహించే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. హామీలు అమలు చేయాలని డిమాండ్ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అడివయ్య మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు, ఇతర హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా ప్రజలకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. చేయూత పెన్షన్ల పెంపుపై హామీ ఇచ్చి అమలు చేయకపోవడాన్ని తప్పుబట్టారు. రాష్ట్రంలోని లక్షలాది మంది లబ్ధిదారులు పెన్షన్ పెంపు కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తు చేసిన వారికి ఇప్పటికీ మంజూరు చేయలేదని ఆరోపించారు. పెన్షన్ వెరిఫికేషన్ పేరుతో అర్హులైన లబ్ధిదారుల పెన్షన్లు రద్దు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం కనిపిస్తోందని పేర్కొన్నారు. ఉచిత విద్య, వైద్యం అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులు, రైతులు, కార్మికులను ఐక్యం చేసి గ్రామీణ ప్రాంతాల్లో కార్మిక-కర్షక ఐక్యతను బలోపేతం చేస్తామని తెలిపారు. మహాసభల్లో జిల్లా అధ్యక్షుడు దేవయ్య, జిల్లా కార్యదర్శి కె. మల్లేశం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఏ. మహేందర్ రెడ్డి, నాగరాజు, జె. సంతోష్, ఎం. లక్ష్మీనర్సయ్య, శేఖర్, రవిప్రసాద్, డి. మల్లేష్, నాగమణి, లచ్చగౌడ్, కవిత, దుర్గ, యాదగిరి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు. వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# బంజారా గిరిజనుల హక్కులు గుర్తింపు కోసం ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం

**ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కొర్ర రాజేందర్ నాయక్**



**జనగామ, జూన్ 07 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ జిల్లా కేంద్రంలో బంజారా గిరిజన సమాజానికి తగిన గుర్తింపు లేకపోవడం అత్యంత బాధాకరమని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కొర్ర రాజేందర్ నాయక్ అన్నారు.

ఆనాటి నుండి ఈనాటి వరకు జరిగిన ప్రతి ఉద్యమంలో బంజారా గిరిజనుల పాత్ర ఎంతో గొప్పదని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటం నుండి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వరకు, జనగామ జిల్లా సాధన ఉద్యమం నుండి గిరిజన హక్కుల పరిరక్షణ కోసం జరిగిన పోరాటాల వరకు ప్రతి ఉద్యమంలోనూ బంజారా గిరిజనులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. రాష్ట్రం కోసం ప్రాణత్యాగాలు చేసిన బంజారా యువత త్యాగాలను ఎవరూ మరవకూడదన్నారు. ఇంతటి చరిత్ర, త్యాగాలు, పోరాటాలు ఉన్న బంజారా సమాజానికి జనగామ జిల్లా కేంద్రంలో ఇప్పటికీ సరైన గుర్తింపు లేకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. బంజారా గిరిజన సమాజం ప్రధాన డిమాండ్లుసంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారిక రాష్ట్ర పండుగగా నిర్వహించి ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలి జనగామ జిల్లా కేంద్రంలో గిరిజన బంజారా భవన్ నిర్మించాలి. జిల్లా కేంద్రంలో ఠాను నాయక్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలి. జనగామ నడిబొడ్డున సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి. జనగామ జిల్లాలో వెంటనే ఐటిడిఏ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి. గిరిజనుల అభివృద్ధికి కేటాయించిన ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేయాలి. తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన ప్రతి గ్రామపంచాయతీకి శాశ్వత గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి తక్షణమే పరిపాలనా అనుమతులు (సాంక్షన్ ఆర్డర్లు) మంజూరు చేసి ప్రత్యేక నిధులు విడుదల చేయాలి. బంజారా గిరిజనుల విద్య, ఉపాధి, సంక్షేమం, సాంస్కృతిక అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి. కొర్ర రాజేందర్ నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు బంజారా గిరిజనుల అభివృద్ధికి అనేక హామీలు ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసినప్పటికీ అనేక గ్రామపంచాయతీలకు నేటికీ సొంత భవనాలు లేకపోవడం దురదృష్టకరమన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయాలు అద్దె భవనాల్లో లేదా తాత్కాలిక ప్రదేశాల్లో కొనసాగడం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అందువల్ల భవనాలు లేని ప్రతి తండా గ్రామపంచాయతీకి వెంటనే సాంక్షన్ ఆర్డర్లు జారీ చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జనగామ జిల్లా కేంద్రంలో బంజారా మహనీయుల విగ్రహాలు, గిరిజన భవనాలు, అభివృద్ధికి అవసరమైన సంస్థలు లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. గిరిజనుల అభివృద్ధికి కీలకమైన ఐటిడిఏ కార్యాలయం లేకపోవడం, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేయకపోవడం అత్యంత సిగ్గుచేటని విమర్శించారు అలాగే జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి బంజారా సమాజం ఆకాంక్షలను గౌరవించి పై డిమాండ్ల సాధనకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. బంజారా జాతికి గౌరవం ఇచ్చిన వారిని జీవితాంతం గుర్తుంచుకుంటుందని, జాతి కోసం పనిచేసిన నాయకులను రాజకీయాలకు అతీతంగా అగ్రస్థానంలో ఉంచుతుందని తెలిపారు ప్రభుత్వం ఇప్పటికైనా బంజారా గిరిజనుల న్యాయమైన డిమాండ్లపై స్పందించి చర్యలు చేపట్టాలని, లేకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు బంజారా సమాజం సిద్ధంగా ఉందన్నారు. అంతేకాకుండా గిరిజన బంజారా సమాజాన్ని నిర్లక్ష్యం చేస్తూ హామీలను అమలు చేయకుండా కొనసాగితే ప్రజాస్వామ్యంలో ఉన్న అత్యంత శక్తివంతమైన ఆయుధమైన ఓటు ద్వారా ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని స్పష్టం చేశారు. బంజారా జాతి అభ్యున్నతి కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకుంటుందని, తమ హక్కులను కాలరాసే వారికి ప్రజాస్వామ్య పద్ధతిలో గట్టి సమాధానం ఇస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకుంటే అతి త్వరలో రాజకీయాలకు అతీతంగా జనగామ జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ గిరిజన సర్పంచ్ లను , ప్రజా సంఘాలను మరియు విద్యార్థి సంఘాలను ఏకం చేసి భారీ ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని, జిల్లా వ్యాప్తంగా ప్రజా గర్జన నిర్వహించి ప్రభుత్వ వైఖరిని ఎండగడతామని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కొర్ర రాజేందర్ నాయక్ హెచ్చరించారు. బంజారా జాతి హక్కుల సాధన కోసం పోరాటం ఆగదు... గౌరవం, గుర్తింపు, అభివృద్ధి సాధించే వరకు ఉద్యమం కొనసాగుతుంది" అని ఆయన స్పష్టం చేశారు.

# శేరి వెంకటాపూర్ గ్రామంలో మట్టి రోడ్డు పనులు ప్రారంభం

**20 ఏళ్ల కల సహకారమైన వేళ**

**ఆనందం వ్యక్తం చేసిన గ్రామస్తులు**

**కోయిలకొండ జూన్ 7**

కోయిలకొండ మండలం శేరి వెంకటాపూర్ గ్రామంలో చెరువు కట్టపై మట్టి రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఆదివారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరసింహులు యాదవ్ గ్రామస్తులతో కలసి మట్టి రోడ్డు పనులను ప్రారంభించారు. గ్రామ బీటీ రోడ్డు నుంచి రెండు కిలోమీటర్ల మేర చెరువుకట్ట ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదలను తొలగిస్తూ మట్టి వేస్తూ చెరువు కట్ట రోడ్డును అందంగా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చెరువు కట్ట రోడ్డుపై మనుషులు సైతం నడవడం ఎంతో ఇబ్బందిగా ఉండేది అన్నారు. పెద్ద పెద్ద గుంతలు పడి, లోయలుగా ఏర్పడి ఉండడంతో పాదచారులు, వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు నరక యాతన అనుభవించే వారన్నారు. ఇలాంటి రోడ్డును నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి సహకారంతో చెరువు కట్ట రోడ్డును అందంగా వేసి రాకపోకలను కొనసాగిస్తామన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూసిన ఈ చెరువు కట్ట రోడ్డుకు మోక్షం లభించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాజ్ కుమార్, వార్డు సభ్యులు చెన్నయ్య, పాల బూతు రాజు, బాలయ్య గౌడ్, పెంటయ్య యాదవ్, రవి, గంగయ్య, బాలయ్య, దాసు యాదవ్, వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.